క్లుప్తంగా

మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ విజేతలకు ప్రశంసలు



బెల్టులు ప్రదానం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, జిందం చక్రపాణి

సిరిసిల్లకల్చరల్: స్పార్క్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్‌లో విజేతలైన చిన్నారులకు బెల్టుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అతిథులుగా హాజరై విజేతలను ప్రశంసించారు. గగ్గూరి దివ్య సారథ్యంలో వేములవాడ, చందుర్తి గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు కుంగ్‌ఫూలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ పర్పుల్, బ్లాక్ బెల్టులు సాధించారు. కనుకుంట్ల సంజన, తూటి విగ్నేశ్, ఆర్నాన్ ఠాకూర్, నివేద, ప్రసన్న బెల్టులు సాధించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ వడ్నాల శ్రీనివాస్‌తోపాటు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



లైట్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ మానస

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపీపీ పడిగెల మానస ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ వెంకటరమణారెడ్డి, బండి జగన్, పాల్గొన్నారు.

వంతెన పూర్తయినందుకు హర్షం



మాట్లాడుతున్న నాయకులు

వీర్నపల్లి: మండలం బావుసింగ్ నాయక్ తండా, భూక్య తండా గ్రామాల ప్రజల దశాబ్దాల కోరిక బావుసింగ్ తండా పరిధిలోని గోన్య నాయక్ తండా వాగుపై వంతెన నిర్మాణం పూర్తి అయినందుకు మంత్రి కేటీఆర్‌కు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి రూ.1.53 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ సురేశ్, హన్మంత్‌నాయక్, రమేశ్, మురళి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ గ్రామాలపై చిన్నచూపు

కోనరావుపేట: ఈ ఫొటోలో కనిపిస్తున్నది కోనరావుపేట మండలం శివంగాలపల్లి–ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామాల సరిహద్దు రహదారి. అక్కపల్లి గ్రామ శివారు వరకు తారురోడ్డు ఉంటుంది. శివంగాలపల్లి గ్రామం నుంచి ఇటు మట్టి రోడ్డు కనబడుతుంది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అక్కపెల్లి శివారులో ఉన్న బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయానికి వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. సరిహద్దు నుంచి శివంగాలపల్లి వరకు గల కేవలం రెండున్నర కిలోమీటర్లు తారురోడ్డుగా మార్చేందుకు నిధులు కరువయ్యాయి. ఇదొక్క ఉదాహరణ మాత్రమే. సరిహద్దు గ్రామాలన్నింటిలోనూ ఇదే నిర్లక్ష్యం కనబడుతోంది. ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడంలో పాలకులు పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

- రోడ్డు పనుల్లో పక్షపాతం
- మధ్యలోనే నిలిచిన పనులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు





అక్కపెల్లి సరిహద్దు వరకు పోసిన రోడ్డు



అధ్వానంగా శివంగాలపల్లి రహదారి

అన్ని గ్రామాల్లోనూ ఇదే సమస్య

కోనరావుపేట మండలంలోని రామన్నపేట గ్రామం మండలానికి సరిహద్దు గ్రామం. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ సొంత గ్రామమిది. రామన్నపేట నుంచి సిరిసిల్ల నియోజకవర్గంలోని చంద్రగిరి, చంద్రంపేట గ్రామాలకు వెళ్లవచ్చు. ఈ గ్రామం నుంచి సుద్దాల వరకున్న సుమారు మూడు కిలోమీటర్ల దూరం కంకర తేలి వాహనాలు నడవలేని విధంగా మారింది. ఈ రోడ్డును తారురోడ్డుగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇదే మండలంలోని మరో సరిహద్దు గ్రామమైన మంగళ్లపల్లి నుంచి వేములవాడ మండలం లింగంపెల్లి, హన్మాజీపేటకు రహదారి ఉంది. మంగళ్లపల్లి నుంచి అటువైపు తారురోడ్డు ఉన్నా, మండలానికి వెళ్లేందుకు ప్రధాన రహదారి అయిన మేయిన్ రోడ్డు వరకు ఉన్న ఒక్క కిలోమీటర్ దారి మాత్రం అధ్వానంగా మారింది. కూరగాయలు అధికంగా పండించే ఈ గ్రామ రైతులు ప్రతి రోజూ సంచులను వేసుకుని మార్కెట్‌కు వెళుతుంటారు. ఈ రోడ్డును తారురోడ్డుగా మార్చాలని చాలా ఏళ్లుగా కోరుతున్నా ఫలితం శూన్యం.

గ్రామాలపై పాలకుల నిర్లక్ష్యం



కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఎల్లారెడ్డిపేట, కామారెడ్డి వైపు వెళ్లాలన్నా ఇదే ముఖ్యమైన రహదారి. అక్కపెల్లి–శివంగాలపల్లి గ్రామాల మధ్య ఉన్న బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. రహదారి సౌకర్యం లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సరిహద్దు గ్రామాలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

– మోతెచిన్న గంగారెడ్డి, శివంగాలపల్లి

రహదారి పనులు చేయాలి



శివంగాలపల్లి పక్కనే ఉన్న బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి ఇదివరకు మల్కపేట నుంచి రోడ్డు ఉండేది. ప్రాజెక్ట్‌లో రోడ్డు పోవడంతో శివంగాలపల్లి రోడ్డే ఇప్పుడు ప్రధాన రహదారి అయింది. రాగట్లపల్లి, దుమాల, అక్కపల్లి, శివంగాలపల్లి రోడ్డుకు రూ.3.68 కోట్లు మంజూరైనా పనులు మాత్రం పూర్తికావడం లేదు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– శివంగాల సురేశ్‌యాదవ్, సర్పంచ్, శివంగాలపల్లి

త్వరలో పూర్తి చేస్తాం

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి–కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామాల మధ్య రహదారి పనులు జరుగుతున్నాయి. శివంగాలపల్లి గ్రామ శివారులో కొంతదూరం మేర రహదారి పనులు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– భూమేశ్వర్, డీఈ, పంచాయతీరాజ్

హామీలను నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దె దించాలి



జెండా ఆవిష్కరిస్తున్న మహేందర్ రెడ్డి

- కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్/తంగళ్లపల్లి: ఉద్యమ సమయంలో ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్, రామలక్ష్మణపల్లె, సేవాలాల్‌తండా, గన్నెవారిపల్లె, తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించి, వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను చూసి ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా, వైఎస్ పాలనను కొరుకునే విధంగా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టబోతున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల సొమ్ముతో ప్రచారాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్‌రెడ్డి, జాలగం ప్రవీణ్, ఉపసర్పంచ్ బషీర్, గజ్జెల రాజు, రాజు, మల్లేశ్, మున్యా నాయక్, భాను, చంద్రమౌళి, సిద్దారెడ్డి, రాజు, మోహన్‌రెడ్డి, రాజు, భరత్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



చెత్తను తొలగించరా?

వేములవాడ: వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డును ఆనుకుని ఉన్న కూరగాయల మార్కెట్ వద్ద చెత్త కుప్పలు పెరిగి దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త కుప్పలను తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: కిరణ్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్, వేములవాడ
ఫోన్ నంబర్: 96400 50405

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

- టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేశ్‌రావు



జెండా ఆవిష్కరిస్తున్న చీటీ ఉమేశ్‌రావు

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ నాయకుడు చీటీ ఉమేశ్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని రాళ్లపేట గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయలన్నారు. గ్రామాల్లో నిధులు రాక, బిల్లులు చెల్లించక అభివృద్ధి కుంటుపడిందన్నారు. దళిత బంధు తరహాలో బీసీలందరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కటకం రాజశేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, ఎడమల భూపాల్‌రెడ్డి, కిసన్, బలరాంగౌడ్, అజయ్య, పరుశరాములు, తిరుపతి, బాలరాజ్‌యాదవ్, గంగాధర్, మైపాల్, రవీందర్ పాల్గొన్నారు.

పాడి రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయం



రాజేశ్వర్‌రావుకు రాజన్న ప్రసాదం అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ: పాడి రైతులకు కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్‌రావు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. రాజేశ్వర్‌రావు జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో కలుసుకున్న ఎమ్మెల్యే రాజన్న ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జెడ్పీటీసీలు రవి, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాస్‌రావు, నాయకులు రాజు, రవి, మధు, మల్లేశం, రాంరెడ్డి పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయండి

రుద్రంగి: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే గంగాదేవి బోనాలు, శంకరుని విగ్రహ ప్రతిష్ఠాపన, గంగా జల వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవానికి తరలిరావాలని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు చిట్టాపురం గంగాధర్ కోరారు. ఆదివారం గంగమ్మ కమాన్ ఆవరణలో వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో రుద్రంగి గంగపుత్ర సంఘం ఉపాధ్యక్షుడు గాజె నర్సయ్య, కోశాధికారి ఎల్ల గంగాధర్, పాలకవర్గ సభ్యులు ద్యావల శంకర్, గాజె భూమయ్య, గంగాధర్, గంగారాం, సభ్యులు దేశవేని శ్రీనివాస్, నర్సయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సిరిసిల్లలో..



దుమాలలో..



వీర్నపల్లిలో..

సిరిసిల్లఅర్బన్/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల, వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సిరిసిల్లలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా కమిటీ అధ్యక్షుడు నరేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ రూ.3016 నుంచి రూ.4016 పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. జిల్లా దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయడానికి మంత్రి కేటీఆర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడం శ్రీనివాస్, ఎల్లా హరిప్రసాద్, విజయ లక్ష్మి, బూట్ల కమలాకర్ పాల్గొన్నారు. సర్పంచ్ కదిరె రజిత, ఉపసర్పంచ్ రేండ్ల హన్మంతు, దివ్యాంగులు దాసారం లింబాద్రి, రమేశ్, తిరుపతి. వేణు లక్ష్మణ్, నర్సయ్య, యాదగిరి, రాకేశ్, నాయకులు శంకర్, రాజిరెడ్డి, పాముల గణేశ్, బాల్‌రెడ్డి, సంజీవ్, రాజయ్య, దినాకర్, రవి, సంతోష్ పాల్గొన్నారు.

పోచమ్మకు బోనాలు

వేములవాడరూరల్: మండలంలోని వట్టెంల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపన చేసిన పోచమ్మకు ఆదివారం బోనాలు తీశారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యామ సుమతి, పాలకవర్గ సభ్యులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఎల్లారెడ్డిపేట: అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని రాజన్నపేట గ్రామానికి చెందిన ఇమ్మడిశెట్టి దేవదాసు కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆదివారం రూ.15 వేల నగదు అందించారు. ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి లేక అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్న అతని భార్య లీల, బీడీలు చుడుతూ తన ముగ్గురు కూతుర్లను చదివిస్తోంది. వీరి బాధలు గమనించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలంపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు మిత్రులు పడకంటి శ్రీనివాస్, యాదగిరి, వాణి, గంగ, సత్యపాల్ కలిసి సాయం అందించి, దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి చేయూతనందించాలని కోరారు.

ఆడబిడ్డ పెళ్లికి అండగా..

ఎల్లారెడ్డిపేట: తల్లిదండ్రులను చిన్నతనంలోనే కోల్పోయిన మండల కేంద్రానికి చెందిన శనిగరపు మౌనిక వివాహానికి ఆదివారం దోస్త్ యూత్ సభ్యులు రూ.10,116 అందించి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు చందనం శివరామకృష్ణ, మేగి రాజు, శ్యామ్, తాటి రవి, శ్రవణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లంతకుంట: మండల కేంద్రానికి చెందిన ఓ.మంగవ్వకు రూ.33,500, షేక్ సఫియునారిన బేగంకు రూ.16 వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి ఆదివారం అందజేశారు.

తంగళ్లపల్లి: మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన బంద లచ్చయ్యకు, నక్క రాజయ్య, గుర్రం హరిత, సల్లూరి విజయ, సత్తు రాజయ్యకు సర్పంచ్ గణప శివజ్యోతి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు.

జాగ్రత్త సుమీ..



బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే బీటీ రహదారిలో పెట్రోల్ బంక్ వద్ద పూడుకుపోయిన కల్వర్టు పరిసరాల్లో పెద్ద గుంత పడింది. గుంత మధ్యలో కర్రను ప్రమాదసూచికగా ఏర్పాటు చేశారు. రాత్రివేళ ప్రయాణం చేసేవారు అదుపుతప్పి గుంతలో పడితే ప్రమాదాలు జరుగుతాయి. గుంత పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా



మాట్లాడుతున్న శేఖర్

బోయినపల్లి: దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్రంలో ప్రజాధనం వృథా చేస్తున్నారని బీఎస్పీ చొప్పదండి అసెంబ్లీ ఇన్‌చార్జి కొంకటి శేఖర్ విమర్శించారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అలువాల అజయ్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు మాంకాళి తిరుపతితో కలిసి ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీలోకి వచ్చాకే సీఎం కేసీఆర్‌కు దళితబంధు గుర్తుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో అక్కెనపెల్లి శేఖర్, అలువాల అజయ్, ఇల్లెందుల అనీల్, మ్యాక మల్లయ్య, కన్నం అనీల్, మార రాజేందర్, మణిదీప్, కట్ట రాజయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే చందర్ పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన వంగ భూమాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదివారం పరామర్శించారు. రామగుండం మాజీ కౌన్సిలర్‌గా పనిచేసిన భూమాగౌడ్ కుమారుడు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీపతిగౌడ్, స్వామిగౌడ్‌ను పరామర్శించారు. భూమాగౌడ్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, తెర్లుమద్ది సర్పంచ్ కిషన్‌రావు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

అమరులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం



మాట్లాడుతున్న బియ్యంకార్ శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక గాంధీ విగ్రహానికి ఆదివారం శాలువా కప్పి నిరసన ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం కోసం అమరులైన వారిని స్మరించకపోవడం బాధకరమన్నారు. రాష్ట్ర సాధనలో పాల్గొన్న వారికి కనీసం గుర్తింపునివ్వడం లేదన్నారు. వచ్చే రాష్ట్ర అవతరణ దినోత్సవానికైనా రాష్ట్ర సాధనకు కృషి చేసిన వారిని సన్మానించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుసుమ విష్ణు, గణేశ్, దేవదాస్, చీకోటి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

21న అంతర్జాతీయ యోగా డే



మాట్లాడుతున్న కృష్ణ

సిరిసిల్లఅర్బన్: ఈ నెల 21న 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థానిక కొత్త చెరువు వద్ద నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి కృష్ణ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యోగా దినోత్సవానికి పురస్కరించుకొని ఐదు రోజుల పాటు స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశామని, 21న ముగింపు కార్యక్రమం ఉంటుదన్నారు. పట్టణంలో విద్యార్థులు, ఉద్యోగులు, ఔత్సాహికులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఆడేపు రవీందర్, గుడ్ల రవి,వేణు, కిరణ్, శ్రీకాంత్, కనకయ్య, శ్రీనివాస్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.